# ప్రత్యుపకారం

ఒకప్పుడు వెనిస్ దేశానికీ, టర్కీ దేశానికీ మధ్య పెద్ద యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ఎందరో టర్కీ దేశస్థులు వెనిషియన్ల చేతుల్లో పడ్డారు. అటువంటి వాళ్లల్లో హామెట్ ఒకడు. వెనిషియన్లు చాలామంది తుర్కీ దేశస్థులని బానిసలుగా అమ్మేశారు. పోతే, హామెట్ ఒక్కడు మిగిలిపోయాడు. బేరం వచ్చినప్పుడు అమ్మవచ్చునని హామెట్‌ని ఒక కొట్లో పడేశారు ఖైదీగా!

హామెట్ ఉంటున్న కొట్టు పక్కనే పెద్దమేడలో 'ఫ్రాన్సిస్కో' అనే ధనవంతుడు ఉంటున్నాడు. అతనికి ఒక్కడే కొడుకు. ఆ కుర్రాడికీ, హామెట్‌కీ ఎలాగో స్నేహం కలిసింది.

ఆ కుర్రాడికి హామెట్ అంటే పంచప్రాణాలూను. రోజూ సాయంత్రంపూటవచ్చి ఇనప ఊచలదగ్గర నుంచునేవాడు కుర్రాడు. హామెట్ కూడా అక్కడకు వచ్చేవాడు.

హామెట్‌ని కుర్రాడు ఏవేవో అడిగేవాడు, ఎన్నెన్నో ప్రశ్నలు వేసేవాడు. హామెట్ అన్నింటికీ విసుక్కోకుండా సమాధానం చెప్పేవాడు. వాళ్ళిద్దరికీ మధ్య ఇనప ఊచలున్నా, హృదయాలుమాత్రం ఏకమయ్యాయి.

ఇద్దరూ ఎంతోసేపు అవీ, ఇవీ మాటాడుకునేవాళ్లు. ఆ కుర్రాడు హామెట్‌కి తనదగ్గరవున్న చాక్లెట్లూ, పిప్పరమెంట్లూ ఇచ్చేవాడు. అంతేగాకుండా వాటిని బలవంతాన, మారంచేసి హామెట్ చేత తినిపించేవాడు.

ఆకుర్రాడికి హామెట్ ఎప్పుడూ అలా విచారంగా ఎందుకుఉంటాడో అర్థంకాలేదు. తనతోవున్న నాలుగు ఘడియలూ సంతోషంగామాట్లాడుతాడు. కాని, తర్వాత విచారంగా వెళ్ళి గడ్డిలో కూచుంటాడు.

**పిల్లా సుబ్బారావుశాస్త్రి**

ఒకనాడాకుర్రాడు తండ్రి దగ్గరకు వెళ్ళి-"నాన్నా! మన తోట దగ్గరే...ఒక తురకాయన ఉన్నాడు. అతను చాలా మంచివాడు. నాకేం ... మంచి మంచి కబుర్లూ, కథలూ చెబుతాడు. కానీ, ఆయనెప్పుడూ విచారంగావుంటాడు. ఎందుకునాన్నా?" అని అడిగాడు.

"ఏమో...పాపం...!"అన్నాడు, మరేదో ఆలోచిస్తూ ఫ్రాన్సిస్కో.

"అతని విచారం పోగొట్టవూ?" అని అడిగాడు కుర్రాడు. "సరేలే!" అని పంపివేశాడు కుర్రాణ్ణి ఫ్రాన్సిస్కో.

ఆ కుర్రాడు తండ్రి ఆ విషయమై శ్రద్ధ తీసుకోకపోగా మళ్లీ వెళ్లి జ్ఞప్తికితెచ్చాడు తండ్రికి-'

"అతను మంచివాడు నాన్నా! నువ్వువచ్చి అతని విచారం పోగొట్టకుంటే వీల్లేదు! రా!!" అని ఫ్రాన్సిస్కోని బలవంతం చేశాడు కుర్రాడు.

ఫ్రాన్సిస్కో కొడుకు మాటనితోసెయ్యలేక కుర్రాడితో హామెట్ ఉండేచోటుకు వచ్చాడు.

"ఇతనే...నాన్నా హామెట్!" అన్నాడు కుర్రాడు.

"హామెట్! నువ్వెప్పుడూ విచారంగా ఉంటావటగా...! కారణం...?"అని అడిగాడు ఫ్రాన్సిస్కో.

"విచారం గాకపోతే నాలాటి అభాగ్యుడికి సంతోషం ఎక్కణ్నుంచివస్తుంది?...స్వాతంత్ర్యంలేకశత్రుదేశంలో ఖైదీగా ఉన్నాను. బేరం ఒస్తే బానిసగా అమ్ముడుపోతాను. నా అన్నవాళ్లెవ్వరూ లేరు! వేళకు తిండిలేదు, కంటినిండ నిద్రఉండదు. భవిష్యత్తు అయినా బాగుంటుందని తృప్తిపడేందుకయినా అవకాశాలు లేవు సంతోషం ఎక్కడిది?..." అని అడిగాడు హామెట్.

"మరి, మీటర్కీ దేశస్థులు, మా వెనిషియన్లని ఎందర్నిలా బాధపెట్టడంలేదు! వాళ్ళ గురించేమంటావ్?" అని అడిగాడు ఫ్రాన్సిస్కో.

"నా దేశస్థులు చేసిన దానికి నేనా బాధ్యుణ్ని! అందుకు నేనా కారకుణ్ణి!! అలాఐతే, మీ దేశస్థులు చేసిన అన్యాయాలకీ, దుర్మార్గాలకీ...మీరే బాధ్యులా...? మీరే

కారకులా??" అని అన్నాడు హామ్లెట్. మళ్ళీ హామ్లెట్టే అన్నాడు—

"నా విషయం నే చెబుతున్నా! నాలాంటి మానవుణ్ని నాకు బానిసగా చేసుకుందామని ఎప్పుడూ అనుకోలేదు. మీ దేశంలో ఉన్న ధనం దోచుకోవాలన్న ఆశ అంత కంటే లేదు—ఐనా భగవంతుడు చేసినదానికి విచారించనక్కర్లేదు" అని.

"హామ్లెట్! నువ్వు మంచివాడివని అబ్బాయి చెబితే వచ్చాను. నీ మంచితనాన్ని తెలుసుకున్నాను కొంతవరకూ! నీకేం కావాలో చెప్పు!" అన్నాడు ఫ్రాన్సిస్కో.

"ఏ దేశస్థుడయినా కోరేది... స్వాతంత్ర్యం. ఎవరయినా తమ దేశంలో ఉండాలని కాంక్షిస్తారు..." అన్నాడు హామ్లెట్ కుర్రాడి తల నిమురుతూ.

"ఐతే, నువ్వో పని చెయ్యాలి!" అన్నాడు ఫ్రాన్సిస్కో.

"ఏమిటది?" అని సూటిగా, ఆశగా ఫ్రాన్సిస్కో కళ్ళల్లోకి చూశాడు హామ్లెట్.

"నిన్ను నే విడిపిస్తాను. ఐతే, నా శత్రువు ఒకడు ఉన్నాడు. వాణ్ని నువ్వు ఈరాత్రే హత మార్చాలి!" అన్నాడు ఫ్రాన్సిస్కో.

హామ్లెట్ ఉగ్రుడయ్యాడు... "ఛీ..." అని చీదరించుకున్నాడు. "ఇదేనా ... మీరు చేసే ఉపకారం? ... ఇటువంటి పనిని ... మీరు మీ "వెనిస్" నంతా ధారవోసినా చెయ్యను. మీ ఉపకారం అక్కర్లేదు ! ... వెళ్ళండి!! నేనిలా ఈ ఖైదులో మగ్గి నశిస్తా... వెళ్ళండి!" అన్నాడు హామ్లెట్.

"సెబాస్...హామ్లెట్! అదీ... మానవత్వం అంటే...! మంచి అంటే అదే! నువ్వు నిజంగా చాలా మంచివాడివి. నీ కోరికని తీర్చాలనుకున్నాను. ఒక్కమారు నిన్ను పరీక్షించాను! పరీక్షలో నెగ్గావు. ఇవాళనే నిన్ను నీ దేశం పంపిస్తాను. పద...! నీ అధికారికి రుసుం చెల్లిద్దాం!" అన్నాడు ఫ్రాన్సిస్కో.

"మీ కెంతయినా కృతజ్ఞుణ్ని! ఆవేశంలో అన్నమాటలకి క్షమించండి...! నా విడుదలకి ఈ చిరంజీవే కారణం! ఈ చిరంజీవి...చిరంజీవి గావాలి!!" అని కుర్రాణ్ని ఎత్తుకొని ముద్దుపెట్టుకున్నాడు

ఫ్రాన్సిస్కో హామ్లెట్ కి కొంత డబ్బిచ్చి, టర్కీ వెళ్ళే నావమీద ఎక్కించేశాడు. హామ్లెట్ కుర్రాణ్ని విడిచిపెట్టలేక విడిచి వెళ్ళేడు. కుర్రాడు వెళ్ళే హామ్లెట్ కి కన్నీళ్ళతో "టాటా" చెప్పేడు.

## 2

కొద్దిరోజులతర్వాత ఒక అర్ధరాత్రి అకస్మాత్తుగా ఫ్రాన్సిస్కో మేడకు నిప్పు అంటుకుంది. అంతా నిద్రలో ఉన్నారు. ఫ్రాన్సిస్కో అరుపులకీ, మిగతా వారి గోలకీ అంతా నిద్రలోంచి లేచేసరికి మేడ చాలావరకూ కాలిపోయింది.

ఫ్రాన్సిస్కో కొడుకు మేడలోనే ఉండిపోయాడని తెలిసింది. వెంటనే ఫ్రాన్సిస్కో మేడవైపుకు పరిగెత్తాడు. కానీ, నలుగురూ కలిసి అతణ్ణి పట్టుకున్నారు. మంటలు బాగా పైకి ఎగసినయ్.

"నా బాబుని తీసుకురండి...! ఎవరయినా సరే...నా ఆస్తి నంతా ఇచ్చేస్తాను—" అని గోలు

(53 వ పేజీ చూడండి)




చర్మపు బాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశినియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధి చెందినది.

"రమణీస్ బేబీ గ్రైప్"

తయారుచేయువారు

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.



## ★ ప్రత్యుపకారం ★

[39 వ పేజి తరువాయి]

పెట్టాడు ఫ్రాన్సిస్కో.

ఎవరూ డబ్బుకోసం ధావడానికి సాహసించలేకపోయారు. ఇద్దరు ముగ్గురు ప్రయత్నించారు కానీ, ప్రాణాలమీద వున్న తీపివల్ల పారి పోయివచ్చారు.

ఇంతలో ఎక్కణ్నుంచో ఒక తను పరిగెత్తుకుంటూ వచ్చి, ఆ మంటల్లోకి దూరిపోయాడు. అంతా అతను చచ్చిపోయాడనుకున్నారు. కానీ, కొద్దినిమిషాల్లో ఆ మనిషి... పసివాడితో...నల్లగా మాడిపోయి బయటకు వచ్చాడు.

అంతా గోలగా అతనిమీద పడ్డారు, అతనెవరా అని. మసి పట్టిన అతనిని ఎవరూ పోల్చలేకపోయారు.

"రక్షించారు! ఇవిగో...యీ నాణాలు తీసుకోండి! రేపు నా ఆస్తినంతా మీపేర రాస్తాను!" అన్నాడు ఫ్రాన్సిస్కో పసివాణ్ణి హృదయానికి హత్తుకొని.

"అక్కర్లేదు! మీ దగ్గర్నే వుండనియ్యండి!" అన్నాడు ఆమనిషి- ఆ గొంతు యిదివరలో ఎక్కడో విన్నాడు ఫ్రాన్సిస్కో. మనిషిని పరికించి చూశాడు. కొద్ది క్షణాల తర్వాత ఫ్రాన్సిస్కో అరిచాడు "హామెట్!" అని.

"మళ్ళీ ఎలా వచ్చావ్?" అని అడిగాడు హామెట్‌ని ఫ్రాన్సిస్కో.

"భగవంతుడి దయవల్ల!" అన్నాడు హామెట్.

"ఔను...అంతా దైవకృప.ఐనా, ఎలా వచ్చావో చెప్పు!"

"నేను ఓడమీద సురక్షితంగా రేవు చేరుకున్నాను అప్పుడే...... వెనిస్‌కు ఓడ బయలు దేరుతోంది. అందులో వెనిషియన్లు మా నాన్నని బానిసగా ఎక్కించుకొని తీసుకు పోతున్నారు. మా నాన్న చాలా ముసలాడు. వెంటనే నేను ఆ ఓడ యజమాని దగ్గరకు వెళ్ళి ఎన్నోవిధాల బ్రతిమలాడేను. కానీ అతనికి దయ కలిగింది కాదు. చివరకు 'నన్ను తీసుకు వెళ్ళండి! నేనైతే యువకుణ్ని! చాకిరీచేస్తాను. నన్ను అమ్ముకుంటే నాలుగురాళ్ళయినా వస్తాయి. ఆ ముసలాడు మీకేం పనిచేయగలడూ?...అతణ్ణి వదలండి నన్ను తీసుకుపొండి! అతణ్ని విడిచిపెట్టి నందుకుగాను ఈ డబ్బు తీసుకోండి!!' అని మీరు ఇచ్చిన డబ్బు యిచ్చేసి, నాన్నను పంపేసి...నేను ఇక్కడకొచ్చేసాను. ఇక్కడికిచేరి మూడురోజు లయింది. దగ్గర్లోనే బానిసగా ఉంటున్నాను" అన్నాడు హామెట్.

ఫ్రాన్సిస్కో కళ్ళ వెంబడి జలజలా నీళ్లు కారినయ్.

"దేవుడి దయవల్ల మీ ఋణం తీర్చుకున్నాను. అసలీ జన్మలో నే మీ ఋణం తీర్చుకోలేననుకున్నాను కాని, "హామెట్ కృతఘ్నుడు కాదు. కృతజ్ఞుడే!" అనిపించుకున్నాను. భగవంతుడు ఏదయినా మన మేలుకోసమే చేస్తాడు. ఇందుకే నన్ను రప్పించి వుండాలి!" అన్నాడు హామెట్.

"హామెట్! నీ ఋణం నే నెలా తీర్చుకోగలనూ?...నా ఆస్తినంతా నీ పేర రాస్తాను తీసుకో...!" అన్నాడు ఫ్రాన్సిస్కో.

"వద్దు...వద్దు! అది నీ దగ్గర్నే ఉండనీ" అన్నాడు హామెట్.

"ఐతే, ఈసారి నిన్ను విడిపించడమే గాదు. నీ దేశస్థు లందర్నీ కూడా విడిపించి, భద్రంగా టర్కీ పంపిస్తాను. అందుకే ఆస్తి అంతా ఖర్చుచేస్తాను" అన్నాడు ఫ్రాన్సిస్కో. హామెట్ ఆనందబాష్పాలు రాల్చాడు. ★

---

## దొంగాటకం

(37వ పేజీ తరువాయి)

పిరికి వాడ్ని కాను." ఉక్రోషంవచ్చేసింది బాబుకి.

"నేనేం కాను. నువ్వే"

"నువ్వే" ఇలా వాళ్ళిద్దరూ పోట్లాడు కోవడం చూచి అమ్మ నవ్వుకుంటూ అమ్మల్ని లాక్కొల్లి బలవంతంగా ప్రక్కలో పండుకో బెట్టుకుంది. బాబుని నాన్న ప్రక్కలో వేసుకున్నాడు. వాళ్ళిద్దరూ గునుస్తూనే నిద్రపోయారు. ★

---

## స్త్రీలు-ఉన్నతవిద్యావశ్యకత

(48 వ పేజీ తరువాయి)

ప్రక్కడు మంచినీళ్ళయినా యివ్వని వారెందరో వున్నారు. ఒకేపనిని ఒకచదువుకున్న స్త్రీ, చదువుకోని స్త్రీ చేస్తే, అందులోని లోపం చదువుకున్నామె చదువుకీ, చదువుకోని ఆమె అజ్ఞానం (తెలియనితనం) కీ ముడిపెటటం మనకి అలవాటయిపోయింది. విద్యావిధానం ఎంత మార్చెందినా "పైఅంశాల్లో అనుభవం" అంటే Practical training యివ్వటం సాధ్యమయేదికాదు. ఇక విద్యావతులు కాని స్త్రీలు పై అంశాల్లో-అంటే పిల్లలపెంపకం, భర్తని ఆదరించి ఆనందింపచేయటం వివాహపూర్వమే అనుభవం కలిగివుంటారేమో నేను గ్రహించలేకుండా వున్నాను. పెళ్ళియి ఇల్లు చక్కబెట్టుకోవటం చేతకాక చాలామంది పెళ్ళికే దూరంగా వున్నారంటే తప్పులేదేమో కాని, అతిశయోక్తి అనిపిస్తోంది. ★